
స్త్రీ శక్తి స్వరూపిణి. ఎంతటి కష్టమైనా సహించగలదు. కనుక అన్ని కష్టాలూ ఆమెకే. ఆమె బలమే ఆమెకు శత్రువు. లేక పోతే ప్రపంచంలో ఇంత మంది స్త్రీలు జీవితాన్ని త్యజించి ఉండరు.



# విడని మొగ్గ

పి.వి. బ్రహ్మారావు

వారం రోజుల క్రిందట సారథికి మామయ్య దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది తనూ, సమతా వస్తున్నట్లు.

'ఎందుకొస్తున్నట్లు చెప్మా? బహుశా సమతకు ఇక్కడకు రావటం ఇష్టమై ఉండవచ్చు. లేక ఈసారి పెళ్లి విషయం తేల్చుకోవాలనా? అయితే సమత రావటం ఎందుకు? ఎందుకు రాకూడదు! ఈ మధ్య సమతలో ఏదో మార్పు వచ్చిందని తనకు తెలిసింది. ఆ విషయం సహనంతో విచారించి మంచి చేకూర్చమని మామయ్యకు విడమరిచి ఉత్తరం వ్రాశాడు. ఇవన్నీ సమత సమక్షంలో మాట్లాడాలా ఏం రాత? 'ఏమో!' మనసు పరిపరి విధాల పోయింది.

పుణ్యంపుచ్చి మరోసారి మోసం చేయకుండా అనుకున్నట్లు నాలుగు గంటల ఆలస్యంతో మాత్రమే హౌరా ఎక్స్‌ప్రెస్ హడావిడిగా నాంపల్లిలో ఆగి విట్టూర్చింది. అంతా దిగేవారే కాబట్టి కొన్ని నిమిషాల్లోనే స్టేషన్ వడపోసి నట్లయింది. సారథి సంభ్రమంతో కేక లేస్తూ మామయ్య దగ్గరకు దౌడుతీశాడు. మామయ్య చాటున సమత తలవంచుకొని నిలబడింది.

"సమతా, నేనంటే నీకింకా భయంపోలేదా! నువ్వు సరిగా చదవకపోయినా—ఈసారి పరీక్ష తప్పిపోయినా నేనేం అనను లే—"

సారథి చాల హుషారయిన వ్యక్తి. మెలో [illegible] వాళ్లను మాట్లాడిస్తున్నాడు. కాని ఎందుకో తనకు తృప్తికరమయిన సమాధానాలు లభించటం లేదు. ప్రయాణపుబడలికతో వాళ్ళు నిసిగిపోయి ఉండవచ్చును.

కారు రివ్వున 'నాంపల్లి' దాటి గార్డెన్స్ ముందుగా సాగిపోతూంది. వెనుక సీటులో కూర్చున్న సమతముఖం తన ముందు అద్దంలో చూశాడు సారథి. సమత చిత్తరవులా ఉంది. మరోసారి కనురెప్పలు దించుకొంటుంది. ఉన్నట్లుండి బంగారు పడుతున్నది. ఇంకోసారి తొట్రుపాటు. తను చదివిన వైద్య శాస్త్రంలో ఇటువంటి లక్షణాలు ఏ జబ్బు కయినా ఉన్నాయేమోనని ఆలోచించాడు సారథి.

ఉ హూ.. కారు హిమాయత్ నగర్‌లో విశాలమైన కాంపౌండు మధ్య చిన్న మేడ ముందు ఆగింది. అందరూ కారు దిగారు. ఉషవచ్చి సమత కాళ్లను చుట్టుకొంది. "వదినా, వదినా.. నువ్వు...ఇక ఎప్పటికీ... ఇక్కడే ఉండిపోవాలి... ఊ అను.. అబ్బా. అవునో"



పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు.—1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయువిధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AW) Jullundur City**

18 మూలికలతో తయారుచేయబడిన ప్రప్రథమ



ఆయుర్వేదిక

పేస్టు మరియు పౌడరు

మామూలుగా శుభ్రపరచటమంటే ఏ పేస్టైనా పౌడరైనా చేయగలదు. కాని, చిగురులను దృఢ పరచే వస్తువులు వాటిలో ఉన్నవా అని ఆలోచించండి. ప్రప్రథమ ఆయుర్వేదిక 'విక్కో వజ్రదంతి' (పేస్టు మరియు పౌడరు) లోగల 18 మూలికలు మీ చిగుళ్లను గుణపరచి, పళ్లను గట్టిగానుంచును తొలిసారి ఉపయోగములోనే సంతృప్తినిచ్చును

విక్కో వజ్రదంతి

పేస్టు మరియు పౌడరు







**Vicco Laboratories Private Limited**
DADAR T.T.-BOMBAY-14.

# విడని మొగ్గ

సమత ఆ పిల్లకోసం తెల్లబారిన తన పెదాలమీద నవ్వుపూసింది. ఆ పిల్ల గంతు లేసింది!

"ఉసే...ఉషా...నీకు చదువు చెప్పేందుకు భలే పంతులమ్మ వచ్చింది. నీక్కావలసినంత ట్యూషన్.. మామయ్యా! ఇంటికొస్తే ఇది నన్ను క్షణం వూరుకోనివ్వదు! ఎప్పుడూ ఏదో పుస్తకం చేతికిస్తుంది. ఈ ఏడు దీన్ని గ్రామర్ స్కూల్లో చేర్పించాలను కొంటున్నాను" అన్నాడు సారథి చెల్లెల్ని చూసి మురిసిపోతూ.

"ఏవరోసే నీ చెల్లెలిది కూడ! ఆ ఉషా... అమ్మేదమ్మా?"

"మీకోసం చూసి చూసి ఈ రోజు రారేమోనని, బాలాజీ మందిరానికి వెళ్ళింది పురాణానికి, మామయ్యా!"

మామయ్య ఉషను దగ్గరకు తీసుకొని డ్రాయింగ్ రూమ్‌లో ముద్దు మాటలు చెప్పించుకొంటున్నాడు.

"సమతా, పైకి వెళ్దాంరా. మేడ మీద ఒకగది వున్నది. అది నువ్వు ఉండేందుకు బాగుంటుంది." సారథి దారి చూపించాడు.

గది విశాలంగా ఉన్నది. ఒకప్రక్క టేబుల్, రెండు కుర్చీలు, జంట కిటికీల దగ్గర ఇనుప మంచం—మెత్తని పరుపు, గోడలకు అక్కడక్కడ మెడికల్ కంపెనీల క్యాలెండర్లు.

"ఇటుచూడు. ఈ తలుపు తెరిస్తే బాత్ రూమ్. నీకు ఇదంతా సదుపాయంగా ఉంటుందనుకుంటాను." సారథి క్షణంలో గ్రువ బంతి మాదిరి మేడమెట్లు దూకుతూ వెళ్ళాడు.

సమత మొదట ఇక్కడకు బయల్దేరే ముందు చాలా దుఃఖం పొందింది. కాని సారథి బావను చూసిన దగ్గరినుంచి, అతని మాటలు ప్రవర్తనవినోదంతోపాటు ధైర్యం కలిగిస్తున్నాయి ఎందుకో?

మనసు వికలమయింది.

ఉస్సురంది.

సారథి అంటే సమతకు మొదటి నుంచీ చెడ్డ భయం. అతను భలే దుడుకు. రవ్వంత కోపంవస్తే ఓర్చుకోలేడు. వీపు చీరేస్తాడు. చిన్నతనంలో తను బడి మానేస్తే నానా అల్లరి చేసేవాడు. సమత భయంతో ఏ తలుపు చాటునో, ఇనప్పెట్టె చాటునో దాగేది. ఎట్లాగో పసిగట్టి పొడుగాటి జడలు రెండూ చేతికి చుట్టుకొని గుద్దులు వడ్డించేవాడు. సమత ఇల్లు ఎగిరిపోయేలా కేకలు పెట్టేది.

అమ్మ యింట్లోనుంచి వస్తే, "చూడు అత్తయ్యా, ఇది బడికి అసలు రావడం లేదు. ఒట్టి మొద్దు. దీనికేం చదువు వస్తుంది? ఈ

మొద్దును ఏ వెర్రి టూరుకో ఇవ్వాల్సిందేగాని నేనుమాత్రం చేసుకోను" అని మూతి బిగించే వాడు, సారథి. "అబ్బో! నిన్ను మహా చేసుకో బోతున్నట్లు!" సమత ఉడికి పోయేది. అమ్మ నవ్వేది. సమతను దూరంగా తీసుకుపోయి మందలించేది. అన్ని గుద్దులు గుద్దిన బావ నిక్షేపంగా ఉండేవాడు. పై పెచ్చు మెప్పులు కూడ, అడపాదడపా దక్కేవి! ఇటువంటి గుద్దుల్ను, చెంపదెబ్బలు, చెవులకి ఎన్నిసార్లు సమత బావ చేత అనుభవించిందో లెక్కలేదు. అందుకే బావంటే హడల్. కాని తను ఇంత చదువు కోవటానికి కారణం బావ పట్టుదలే!

సారథి ఇప్పుడు ఎంత సౌమ్యుడు! ఎంత సరదాగా ఉన్నాడు! ఇక్కడికి వస్తున్నంతసేపు తన ప్రయాణానికి కారణం గుర్తుకు వచ్చి నపుడెల్లా గుండెల్లో రైళ్లు పరుగెత్తేవి. సారథికి ఎంత కోపం వస్తుందో—ఏమో? ఏమంటాడో? పైగా తను విన్నది — బావ ఇప్పుడు హైదరాబాదులో ఇంగ్లీషు డాన్సులు, పాపం పాలవుతున్నాడని. ఉండబట్టలేక ఒకసారి ఈ విషయం ఎత్తిపొడుస్తూ, తను పెద్ద తనం వహిస్తూ ఉత్తరం కూడ వ్రాసింది. మరి ఇప్పుడు? తన పాఠం? సమత బెంబే లెత్తిపోయింది. చెరచెర బాత్‌రూమ్‌లోకి వెళ్లి షవర్‌బాత్ మొదలు పెట్టింది.

"వదినా...వదినా..తలుపు తీయి..." ఉష తలుపు తట్టింది. సమత విడుపాటి వెంట్రుకలు మీద కప్పుకొని తలుపుతీసి ఉషముఖంలోకి చూసి నవ్వింది.

"అయ్యో..వదినా..సబ్బుతో స్నానం చేస్తు న్నావా?— ఇదో షాంపూ" ఇంత షాంపూ నెత్తిన పోసి వదిన వంటినిండా తెల్ల మబ్బుల్లా ఉన్న నురుగు చూస్తూ నిలబడింది ఉష.

"ఉషా, క్రింద ఎవరున్నారు?"

"అన్నయ్యా, మామయ్యా మాట్లాడ కొంటూ నన్ను మేడ మీదకు పంపారు."

సమత శరీరం మీద నురుగు మంచు ముద్దల్లా అనిపించి వణుకు పుట్టించింది. సమత తలారబెట్టుకొంటూ మేడ మెట్ల దగ్గరకు వచ్చి నిలబడింది.

తండ్రి ముఖంలో విచారం ముంచుకొని ఉన్నది. సారథి గడ్డం క్రింద చేతులు పెట్టుకొని ఆలోచిస్తున్నాడు. అతని శరీరం కాస్తియం ఇంజెక్షన్ తీసుకొంటున్నట్లు ఉడికి పోతున్నది.

తనకు కాబోతుందను కొంటున్న సమతకు తను చిన్నతనం నుంచి ఆమె జీవితానికి పునాది వేస్తున్నాడు. అత్తయ్య, మామయ్య మ్యాలు చదువుతో ఆపు చేయించాలను కొంటే వాళ్లను వెయ్యి విధాల సమాధాన పరచాడు. ఫలితంగా సమత ఇప్పుడు ఆనర్స్ చదువుతూంది. అది పూర్తి కాగానే వివాహం చేసుకోవాలనుకొన్నాడు. ఒకసారి తన అలవాట్లను విసగించుకొంటూ సుభాషితాలతో వ్రాసిన సమత ఉత్తరం చదువుకొని సంతోషించాడు. కాని ఇదంతా ఏమిటి? సమతకు తనంటే, భయం, గౌరవం తప్ప మరేంలేదా? తనకు కలిగిన అలవాట్లు విని మనసు అసలు విరిగి పోయి ఉంటుందా?

సమత అనురాగం తనదే కావాలని ఏమిటి? ఆమె మీద తనకు ఆశలు ఉండ వచ్చును. తన మీద ఆమెకు అనురాగం కలగాలని ఏముంది?

"సారథీ, ఇక ఈ ఉపద్రవాన్ని శాంతంగా దిద్దే భారంనీది. మమ్మల్ని ఎట్లా దరి చేరు స్తావో? మీ అత్తయ్య పూర్తిగా దిగులు పడిపోయింది!" మామయ్య చివరిసారిగా సారథి మీద తనకు ఏ ఆశ ఉన్నదీ వ్యక్తం చేస్తున్నాడు.

"నువ్వు మరేం గాభరాపడకు, మామయ్యా. అంతా నేను చూస్తాను. ఒక విషయం. మా అమ్మ నీకు ఎంత చెల్లెలయినా, ఈ సంగతులు అమ్మకు చెప్పకు. అమ్మకు చాదస్తం జాస్తి!" సారథి సమస్య పరిష్కారానికి మళ్లీ క్రొత్త చిక్కులు లేకుండా చూసుకొంటున్నాడు.

సారధి హాస్పిటల్‌కు నాలుగు రోజులు సెలవు పెట్టాడు. సమత మనోవీధులను వెంటాడటం ప్రారంభించాడు. ఇప్పుడు సమతకు తనంటే భీతిపోవాలి. అందుకు తను ఎంతో కృషి చేయాలి. మనసిచ్చి, మర్మం విడిచి మాట్లాడేలా చేయాలి.

మామయ్యా, సమతా ఉషా, తనూ కలిసి ఒకరోజు కారులో గండిపేట వెళ్లారు. అక్కడ ప్రశాంత వాతావరణంలో, సమతను దూరంగా తీసుకుపోయి, సముద్రంలాంటి చెరువు ముందు ఉత్సాహం కల్గించే మాటలు చెప్పాడు. అందమయిన విశాలమయిన సృష్టి భయ సంకు చిత భావాలను దూరంచేసి విశాలమైన భావో ద్రేకానికి కారణం కావచ్చును.

రాత్రి క్లబ్ థియేటరులో ఈజిప్షియన్ డాన్సుకు వెళ్లారు, మనసుకు ఉల్లాసం, ఉత్తేజం కలిగింపవచ్చునని.

మరోరోజు మ్యూజియంలో మనిషి హస్త కౌశలం, కళా విశిష్టత, కళారాధనలో మనిషికి గల అద్వితీయమైన ఆకాంక్ష వివరించాడు. మనిషిలో దీక్ష, జిజ్ఞాస ఎటువంటి అద్భుత సృష్టికి దారి తీయగలవో తెలియజేశాడు.

సమత మనసును మరో విధంగా మార్చ టానికి ఏమందూ తెలియని డాక్టర్ సారథి మాటలతో సమతకు వైద్యం చేస్తున్నాడు!

సాయంకాలం "అలా గార్డెన్స్‌కి వెళ్లి, రాత్రికి రవీంద్ర భారతిలో నాటకం చూసి వస్తామమ్మా" అంటూ సారథి కారు దగ్గరకు వేగంగా వెళ్లాడు.

"ఆ మూడు ముళ్లూ పడేవరకూ కాస్త ఓపిక పట్టండర్రా!" అంటున్న అత్తయ్య మాటలు విని సమత కుమిలిపోయింది. ఇంకా


దీపావళి అభినందనలు

గంగా బ్రాండ్ ఫాబ్రిక్స్

★

చేనేత దినుసులు

పేరుగాంచిన
'6000', 'యువరాజ్'
మరియు ఇతర
దోవతి రకాలు,
2×4 లుంగీలు,
G. 51, G. 71 మల్లు రకాలు,
లాంగ్‌క్లాత్,
చీటీలు మొదలైనవి.

పవర్‌లూము రకాలు

మేలైన మంచి పద్ధతిలో
మా పవర్‌లూములందు
తయారుచేయబడిన
SM. 901, SM. 801 మల్లు
గాడా రకాలును
దోవతులును విక్రయింపబడును.

ముదలియార్
ఈరోడ్.
122. : : తంతి :

## ఉచితము



వివిధ అందమైన రంగులలో శాలువలు స్టాండర్డు సైజు రు. 7/— పోస్టేజి రు. 1–50. 2 శాలువలు రు. 13/— పోస్టేజి రు. 2/— 3 శాలువలు రు. 18/— పోస్టేజి ఉచితం. ఇంకను కొత్త సంవత్సరం డయరీ ప్రతి శాలువతో ఉచితం. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**HIMALAYAN FABRICS,**
**(APV) Faridabad (Near Delhi)**

## నారసింహ లేహ్యం

బంగారు చేరినది. మేహము, నిర్వీర్యము, నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధిని కలిగించును.
20 తు డబ్బీ రు. 3–8–0.

## రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు.1-4-0; పోస్టేజి రు.1-1-0. మా క్యాటలాగు, కాలెండరు ఉచితం. పి. సి. ఏ. అండ్ కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.




ఆహార లోటువల్ల మీరు నీరసించిపోతున్నారా?

ఆల్బో-సాంగ్ సేవించండి

దివ్యమైనది మరియు సామాన్య పోషక ఆహారమును పొదుపుగాను వైజ్ఞానికంగాను బలపరచును.

టీ, కాఫీ, పాలు, గంజి, పళ్ల రసం మొదలైనవాటితో కలిపితే ప్రీతికైన రుచిగలది. ఆల్బో-సాంగ్, శిశువులకు, ఎదిగే పిల్లలకు, చంటి బిడ్డ - తల్లులకు, మెదడునుపయోగించే పనివారికి, వృద్ధులకు, బలహీనతకు, రక్తహీనతకు మరియు రోగ విముక్తులై కోలుకుంటున్న వారికి, దివ్యమైనబలవర్థక ఆహారము.




పౌడర్‌గాను, బిళ్లలుగాను దొరుకుతున్నవి.

జె. అండ్ జె. డిషేన్
హైదరాబాద్


# విడని మొగ్గ

వయం. సారథిముందు తను ఈ మాటలు వినటం జరిగితే చిత్రవధకాదా? చైనీస్ గార్డెన్సులో సమతా, సారథీ ఒకమూల కూర్చున్నారు. సమత పసిపిల్లలా కూర్చుంది. దూరంగా ఒక మంటపంలాంటి దానిమీద ఎవరో కాళ్ల క్రింద ఇనుప చక్రాలు కట్టుకొని రివ్వు రివ్వున దొర్లి పోతుంటే వినోదంగా ఉన్నది. కొద్ది సేపటికి లైట్లు వెలిగాయి. సమత మనసులో చీకటి పొరలు వేస్తున్నాయి. సారథి ఏదో సాధించాలని వేదన చెందుతున్నాడు.

"సమతా!" సారథి గొంతు బలవంతం చేసింది.

"ఊఁ!" సమత తలవంచుకొన్నది.

"ఈ పూట నేను ఒకవేళ నీ మనసు కలత చెందేలా మాట్లాడితే మరేం అనుకోవు కదూ? ఈ బావకు అమాత్రంచనువు ఇవ్వు." సారథి స్వరం అప్పుడు ఎంతో మృదువుగా ఉంది. సారథి మంచి మాటలు మరో దెబ్బ కొట్టినాయి సమతను.

మరోసారి "ఊఁ" అనలేదేమో సమత.

"అత నెవరు?" సారథి తెగించి అడిగాడు.

"..........."

"తెలిసి అడగటం లేదు. నిజం ముందుగా తెలుసుకోవటం మంచిదని!" సారథి సదభిప్రాయం కోసం ప్రాకులాడుతున్నాడు.

"క్లాస్‌మేట్— పేరు కరుణాకర్!" సమత ఇంకేం చెప్పగలదు?

"అని నాకు తెలుసు. ఎటువంటి వాడు?" సారథి సూటిగా అడగలేదు.

"మొదట మంచి వాడు అనుకోవటం జరుగుతుంది కదా! ఇప్పుడు ఎటువంటి వాడో మీరే నిర్ణయిస్తారు."

"మీరు ఒకరినొకరు ఏదో సందర్భంలో పరిచయం— స్నేహం—ఇవ్వన్నీ నువ్వు జాగ్రతగా ఆలోచించుకున్నావా?"

"అతన్ని గురించి వూహించుకున్నాను. ఆలోచించలేదు. అక్కడేపొరపడానేమోననిపిస్తున్నది."

"అతని నైజం ఇప్పుడు గ్రహించావా?"

"ఆ పిరికివాడని... అసమర్థుడని."

"ఇప్పు డతను యూనివర్సిటీలో లేడా?"

", నాకు తెలిసినంతవరకు— స్నా వివాహం జరగాలని ఇంట్లో తెలియ జేశాడట. ఇంట్లో పూర్తిగా తిరస్కరించారు. అంతేకాదు. అతని చదువుకు స్వస్తి చెప్పించారు. తరువాత ఏవో ఉత్తరాలు వచ్చాయి. తను అవమానం, అపజయం అనుభవిస్తున్నాననీ—తన ధ్యేయం కొనసాగినవాడు తిరిగి

(తరువాయి 43 వ పేజీలో)

# విడని మొగ్గ

( 8 వ పేజీ తరువాయి)

యూనివర్శిటీకి వస్తావని—

"నాస్థితి తెలియజేస్తూ ఉత్తరాలు వ్రాశాను. కాని ఏం సమాధానం రాలేదు. ఒకసారిమాత్రం ఎవరో అక్కడ మంచి నన్ను— పలువిధాల దూషిస్తూ—ఏవేవో పిచ్చి మాటలు వ్రాశారు. అంతకు మించి నాకేం దక్కలేదు." సమత నిట్టూర్చింది.

"ముందుగా మీ మార్గమేమిటో మీరు వూహించుకో లేదా?"

"ఆనర్స్‌లో చేరిన రెండో సంవత్సరం మంచి మా స్నేహం మొదలయింది. క్రిందటి మేనికి వెళ్ళేముందు—ఆనర్స్ పూర్తికాగానే తను ఎక్కడో చోటున లెక్చరర్‌గా చేరి వివాహం చేసుకొంటా నన్నాడు—"

"నువ్వు బొంబాయి ఎక్స్‌కర్షన్‌కు వెళ్లి నవుడు—?"

"అతనూ మా పార్టీలో ఉన్నాడు. దాదాపు అది మా ఇద్దరితోనే గడిచినట్లనిపించింది. ఒకరోజు ఎలిఫెంటాగుహలు చూడాలని వెళ్లాము. అది ఆదివారం— అందరం జట్లు జట్లుగా విడిపోయాము. అతనూ, నేనూ ఒకదారి అయ్యాము. ఆ ప్రకృతి దృశ్యాలు-వాతావరణం-సృష్టిదేవత ఒడిలో ఉన్నట్లనిపించింది! అక్కడే ఆవేశంలో చేసుకున్న అవధుల్లేని వాగ్దానాలు తెలియని బలాన్ని పోశాయి. బలమయిన నమ్మకాలకు గురిచేసి పరవశం చేశాయి— అతని వశం.." సమత ముఖం కాంతిహీనంగా పేలవ మయింది. సారథి ఏం చేయాలో తెలియక సతమత మౌతున్నాడు.

"నేను వాళ్లవూరు వెళ్తేమంచి కలుగవచ్చు నేమో?"

"ఏం ఫలితం ఉండదు. అది నాన్నగారే చేసి ఫలితం పొందారు."

ఆలోచనలతో సారథి క్రుంగిపోయాడు. భారంగా లేచాడు.

"రవీంద్ర భారతికి ఇక వెళ్దామా?" అన్నాడు.

"ఇంటికి వెళ్లాలని ఉన్నది." సమతకు ఇంక ప్రొద్దు పుచ్చటం ఇష్టం లేదు.

"పరేవద. నాకూ అంత ఇష్టం లేదు."

ఇంతలోనే వచ్చినందుకు అమ్మ విస్తుపోయింది. సారథి రాత్రి ఏదో చదవా లను కున్నాడు. దృష్టి కుదరలేదు. ఆ రోజు వచ్చిన మెడికల్ లిటరేచరు చూస్తున్నాడు. మామయ్య వచ్చి ఎదురుగా ఉన్న పేం కుర్చీలో కూలబడ్డాడు.

"సారథీ, ఇంకా ఆలస్యం చేయటం మంచిదికాదు— రేపే..." తండ్రి ఆవేదన అది. కూతురు కోసం కావచ్చు. పరువుకోసం కావచ్చు.

"సరే మామయ్యా!" సారథికి నిర్ణయం నిశ్చయమైంది. ఒకసారి సమతను చూడాలని మేడ మీదకు వెళ్లాడు. సమత దూరంగా కుర్చీలో కూర్చుని ఉన్నది. కళ్లు ఎర్రబడ్డాయి.

"సమతా, నీకు నిద్ర రావటం లేదు కదూ!"

"ఆ..లేదు..నేను యూనివర్శిటీలో చేరినప్పటి మంచి ఇంతే ... అలవాటయింది."

"నాకు తెలుసు. నీకు నిద్ర వచ్చేందుకు మందిస్తాను." సమతకు అదే మంచిదనిపించింది. సారథి మందు అందించాడు.

"అబ్బ! ఇది ఎంత చేదు— తీపి. ఈ డాక్టర్లకు చేదుమందులు తప్పితే తియ్యటి మందులు ఇవ్వటం చేతకాదా—" గ్లాసు క్రింద పెడుతూ అన్నది.

"వూ..ఇంకోయింత తీసుకో. తొందరగా నిద్ర పోతావు!" సమత గొంతులో పోసుకున్నది.

"ఇదే విషయయితే ఎంత బాగుండును!" చిన్నగా అన్నది.

"నీకాఆలోచన ఎందుకు?" సారథి అడిగాడు.

కాసేపాగి మత్తుగా "ఈ ఆలోచనలతో నిమిషాల తరబడి లేబరేటరీలో ఎన్నోసార్లు నిలబడిపోయేదాన్ని. కాని ఎందుకో తెగించలేక పోయాను." సమత కళ్లు మూతలు పడుతున్నాయి. హాయిగా ప్రక్క మీద ఒత్తిగిల్లింది. సారథి ఖరీదైన ఆ మందును చప్పరిస్తున్నాడు. సమత బరువుగా కళ్లెత్తిచూసింది. సారథి చేతిలో లావు సీసా, గ్లాసూ ఉన్నాయి. తీవ్రంగా ఉన్నాడు. ఆ స్థితిలో ఇంకేం బోధ పడలేదు సమతకు. సారథి నవ్వుకున్నాడు తనలో.

* * * *

"నేను పని చేసేది ఇక్కడే సమతా!" కారు దిగుతూ చెప్పాడు సారథి. ఎంత పెద్ద నిర్మాణం! ఇంత అందమైనకట్టడం అన్నృతిగా ఉండటం తా నెన్నడూ చూడలేదు అను కున్నది సమత.


## చందాదారులకు విజ్ఞప్తి

ఆంధ్రపత్రిక సచిత్ర వార పత్రిక కొరకు చందా మొత్తం లోగడవలె చిత్తూరుకు కాక 'సర్క్యులేషన్ మానేజరు, ఆంధ్రపత్రిక లిమిటెడ్, బీసెంట్ రోడ్, విజయవాడ-2' చిరునామాకు పంపాలని కోరుతున్నాము.

— మానేజరు




మాతృమూర్తి

చిత్రం—ఎస్. రమాసుందరి (ఖర్గపూర్)

సమత ఒక గదిలో కూర్చుంది. కూర్చుందే గాని ఏదో పెద్ద పర్వతం మీదనుంచి దొర్లి పోతున్నట్లుంది. సారథి ఒక లేడీ డాక్టరుతో కొద్ది సేపటికి వచ్చాడు. సమతను ఆ డాక్టరుకు పరిచయం చేశాడు.

"నా క్లోజ్—ఫ్రెండ్— మరేం భయ పడకు —వెళ్లిరా." సారథి సమతను లేడీ డాక్టరుతో పంపి కూర్చున్నాడు. అసలు సమతను ఇక్కడకు తీసుకురావటం తనకు ఇష్టం లేదు. కాని సమత తన ముందు సిగ్గుతో కుమిలిపోతుందేమోనని ఈ పని చేశాడు. ఒక మెడికల్ డైజెస్ట్‌తో కాలక్షేపం చేస్తున్నాడు సారథి కుర్చీలో. లేడీ డాక్టరు నవ్వుతూ లోనికి వచ్చింది. సమత వాకిలి దగ్గరే నిలబడిపోయింది. ముఖం చాటు చేసుకున్నది. "మిస్టర్ సారథీ, అమ్మాయికి మూడోనెల దాటింది. తమాషాకి ఎవరని అడిగితే చెప్పలేదు! పాపం సిగ్గు. మీరు కూడ ఇదేంపని, తండ్రికాకముందే! శుభలేఖలు పంపూ!!" డాక్టరు తొందరపాటు వెలిబుచ్చింది. సారథి మనసు గతుక్కు మన్నది. డాక్టర్ని ప్రక్కకు తీసుకుపోయి ఏదో చెప్పి వచ్చాడు. సమత ముఖంచూడలేక పోయాడు. సమత వెంటవచ్చి కారులో కూర్చుంది. కారు ఇల్లు చేరుకున్నది. సారథి దిగాడు.

"అయ్యో! మీ తిరుగుళ్లు బంగారం కాను! వేళకు భోజనం కూడ మరచారేమ్రా!" అమ్మ ఎదురవుతూనే అన్నది. సమత కారు దిగుతూ కూలబడింది. వాంతి చేసుకున్నది.

"అయ్యయ్యో! దానికి హోటల్లో ఏం నూనె పదార్థాలు తినిపించాడో—వాంతి చేసుకున్నది. ఆ పాడు హోటళ్లవేపే పోవద్దని ఎన్నిసార్లు చెప్పినా వింటేనా?" అని సమతను పట్టుకొని ఇంట్లోకి నడిపించుకు పోయింది.

సారథి రెండు పుల్లటి మాత్రలు నోట్లో వేశాడు. సమత మధ్యాహ్నం మేడ మీద కూర్చుని దిక్కూదరీలేకుండ ఏడ్చింది. తన దౌర్భాగ్యానికి ఆదర్శంతో చదివించిన బావ— ఆశతో మార్గాలు వేసిన బావకు అపరాధం చేసింది. కళ్లముందు మెరిసే బంగారాన్ని చూసి, కళ్లుమూసుకొని మట్టి పట్టుకొన్నది.

ఆస్పత్రిలో లేడీ డాక్టరు, "మీ బావ గారేనా కారణం!" అన్నమాటలు సమతను మరీ వేధించినాయి. తనను వాత్సల్యంతో చూస్తున్న బావకు తను నింద కలిగించింది. ఎంత పాపిష్టిది! పిచ్చిగా గదంతా తిరిగింది. కిటికీ చువ్వలు గట్టిగా నొక్కుతూ దూరంగా చూస్తున్నది. రోడ్డు అవతల చెట్టు నీడన ఎవరో మాసిన గుడ్డలతో పైకి చూస్తున్నాడు. తటాలున తలుపులు వేసి, వచ్చి మంచం మీద పడింది. లేచి వెళ్లి, తన పెంచిలో ఏదో వెతుక్కున్నది. మళ్లీ భద్రంచేసి నెమ్మదిగ వచ్చి కళ్లుపెద్దవిగా చేసి ఆలోచనలో పడింది.

"వదినా...వదినా... సిన్నర్... అంటే ఏమిటో అర్థం చెప్పవూ?" పరుగెత్తుకు వచ్చిన ఉష రొప్పుతూ సమాధానం కోసం ఎదురు చూస్తున్నది. అనుకున్నంత వేగంగా సమాధానం దొరకలేదు ఆ పిల్లకు.

"చెప్పు వదినా, త్వరగా."

"ఉషా—నీకు తెలియని మాటలు ఏమయినా ఉంటే యితరుల నడిగి అర్థం తెలుసుకోవటం కంటే, నీ అంతట నీవే డిక్షనరీ చూసి వెతికి తెలుసుకోవడం ఉపయోగం. ఆ మాటకోసం వెదకటంలో చాలాసార్లు ఆ మాటను వల్లె వేస్తావు. నీ కళ్లతో చూసిన ఆ అర్థాన్ని త్వరగా మరిచిపోలేవు. ఈ పద్ధతి ఎంతో లాభకరం. అవునా?"—తలూపుతూ ఉష గది లోనుంచి పరుగెత్తింది, మాటల అర్థాల వేటకు.

ఉషను త్వరగా పంపగలిగినందుకు బరువుగా గాలి పీల్చుకొని, తనలోకంలోకి జారిపోయింది సమత. 'పాపి' అంటే ఎవరు? ఏది పాపం? ఆ మాటకు అర్థం ఏమిటి? ఒకరి నోటి దగ్గరిది దూరంచేయటం పాపం. పాలు త్రాగే దూడను బలవంతంగా దూరం చేసి పాలు పితుక్కోవటం? ఏమవుతుంది?

లంచం తీసుకోవటం అవినీతి. ఆ మనిషిని అప్పులకి దిగజార్చటానికి కారణభూతులయిన మనుషులు? మంచీ — చెడూ. సమాజక్షేమం కోసం మనిషి తీర్చిదిద్దిన బాట మొదటిది. దీన్ని గురించి మనిషికో అర్థం, మనిషికో నిర్ణయం. బద్ధులయిన వాళ్లు ప్రశంసనీయులు. కానివారు పాపులు. శిక్షార్హులు. అందులో స్త్రీలూ, పురుషులూ రెండు రకాల నిర్ణయాలు. ఒకే తప్పుకు వేరువేరు శిక్షలు.

ఒక యువకుడు ఒక యువతిని చెరిస్తే— సంఘం అతన్ని ఆవేశంతో దూషించి, కొట్టి ఘందరిస్తుంది. మంచి సంబంధం చూసి వివాహం చేసుకొని బుద్ధిగా ఉండమని సూచిస్తుంది. అనుసరించినవాడు తృప్తి పడుతుంది. మరి ఆ యువతికి దక్కేది? ఏ మనిషి జాలి? ఏ మనిషి సహనం? ఎవరి ప్రేమ? ఎవరి బంధం? 'ఆ అమ్మాయి యేం చేస్తుంది, ఖర్మం. అయినా యిదంతా మన కెందుకు? గంతకు తగ్గ బొంత. ఆ అమ్మాయికి తగిన వాళ్లే ఉంటారు. మనకు సరసమయినవి సవాలక్ష సంబంధాలు!' అదీ మిగులు.

పైన పడిన పాపానికే ఫలితం అది అయితే— మరి?

కవి—గాయకుడు — ప్రేమికుడు— ఎంతో మధురంగా వర్ణించి — గానంచేసి— ఆరాధించిన స్త్రీ జీవితం— ఏ కారణం వల్లనైనా ఒక మెట్టు జారిపోతే, ఏ శక్తి చేయూత నివ్వదు. చిత్రహింసకు గురి కావలసినదే. తరతరాలుగా తరలివస్తున్న శాపమేమో యిది.

తిరిగి తిరిగి మనసు నిస్పృహ, నైరాశ్యం, అశాంతితో సుడులు తిరిగిపోయింది. నిత్యం జరుగుతున్న చర్చే యిది సమత మనో రంగంలో.

* * * *

మామయ్య పట్టుదల మీద సమత భవిష్యత్సమస్య పరిష్కరించేందుకు సారథి నిర్ణయం చేసుకున్నాడు. మూడు నెలలు మాత్రమే కాబట్టి ఏ ఆపరేషన్ బెడదా లేకుండ మందుల తోనే ముగిసిపోవటం కొంత సులువు మార్గమయింది. సారథికి యిష్టం లేకపోయినా ఈ నిర్ణయం తప్పింది కాదు. ఆలోచనలతో ఆలస్యంచేస్తే ప్రమాదం ముంచుకు రావచ్చును. ఇక తొందర పడక గత్యంతరం లేదు. తన దగ్గరకు జీవితంలో తొందరపడి పరుగులు తీస్తూ ఎబార్షన్‌కోసం వచ్చిన ఎందరినో తూలనాడాడు సారథి. వాళ్లా విధంగా అయినందుకు గుచ్చి గుచ్చి అడిగేవాడు. తనకు వాళ్ల మాటలు జాలి కలిగించేవి కావు. కాని అదే యిప్పుడు మామయ్య కూతురు సమతకు సంభవించింది. ఎవరిని అనగలడు? అసలు మామయ్య శాంతస్వభావుడు కాబట్టి సరిపోయింది. మరొకరైతే తనను దులిపేసేవారు. మరి తనేకదూ సమతకు స్వేచ్ఛ కావాలని, చదువుకావాలని ఘోషించింది? అది అనర్థపాలైంది. ఇపుడు సమత జీవితం, మామయ్య పరువు, అత్తయ్య రోదన— అంతా దీనావస్థ అయింది. నిజానికి తను గురిపెట్టి కొట్టిన రాయి గురితప్పి యిందరి జీవితాలను కొట్టింది. తను సమతను ఈ ప్రమాదంనుంచి తప్పించబోతున్నాడు. ఇంతటితో అంతా సరి కాగలదా? సమత భవితవ్యం? ఏనాటికైనా తెలియని ఎవరికో అంటగట్టాలి. అంతటితో ఇది సమసి పోగలదా? ఈ రహస్యం ఏనాటికైనా బయట పడితే? అప్పుడు సమత తనకు కలిగిన పిల్లలతో సహా క్రొత్త సమస్య—క్రొత్త కోత. ఈ విషాద

ఉబ్బసమునకు,
పిల్లు బొంకోలో (పొడరు)
దగ్గు-అయాసమును అతిత్వరగా నివారించును.
అన్ని మందుల షాపులలో దొరకును
బెంకాల ప్రైవేటు లిమిటెడ్, కలకత్తా
ఆంధ్రప్రదేశ్ హోల్ సేల్ డిస్ట్రిబ్యూటర్లు
శ్రీ వెంకటేశ ట్రేడర్సు.

మంచి పుస్తకాలు
జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:- ... రూ 3-50.
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు. ......రూ 3-50.
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు. ........ ....రూ. 3-50.
అమ్మక రహస్యాలు:- వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్త దారులు. రూ. 6-00
ఉద్యోగదర్శిని:- మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు. రూ 5-00
ఆత్మజ్ఞానము:- శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ 2-50
పోష్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీయింటికి పంపబడును.
దేశసేవ ప్రచురణలు, ఏలూరు. ఆంధ్ర

మంచి రహస్యం
గ్లోరియా ద్రవాన్ని, మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును, ముఖంలో మొదిరూపును, పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును ఎండకువచ్చే, నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును
వెల రూ 1-75. అన్ని షాపుల్లో దొరుకును.
JANITA PRODUCTS, ELURU. A.P.

చాలా నమ్మకమైనవి


"సులేఖ"
మరియు
"ఛీఫ్‌మన్"
ఫౌంటెన్ పెన్‌లు
PENMEN'S INDUSTRIAL SERVICES
BOMBAY-67.

నాటకానికి నాంది పాడింది తను. అసలు రజస్వ అయినప్పుడే మామయ్య సమతకు పెళ్లి చేయాలని అన్నాడు. చిన్నతనం నుంచి కొట్టి చదివించిన తను మామయ్యను బ్రతిమాలి సమతను కాలేజీకి పంపాడు. మామయ్యకు ఆశ కల్పించి యూనివర్సిటీలో చేర్పించాడు. ఇప్పుడు యిందులో తన పాత్ర ఏమీ లేదా? సారథి మనసు రోజంతా అన్వ్రత్తిలో ఘర్షణ పొందుతూనే ఉన్నది. చివరికి తనే మూలం నుపిస్తున్నది.

సారథి తనకు తెలిసిన భౌతిక శాస్త్రం, సంఘజీవితం సరి పోల్చుకున్నాడు. సమత దేహం ఒక ప్రమాదానికి గురి అయింది. అందుకని ఆమె జీవితం శాశ్వతంగా కుంటువడిపోవాలా? అది ఎవరి పాలిటో సదాలని ఎందుకనుకోవాలి? తనే సమతకు ఎందుకు తావివ్వకూడదు? అది మొదట నుంచీ ఉన్న నిర్ణయమేగా? సారథి దృఢనిశ్చయం చేసుకున్నాడు. సమతను తన జీవితంలోకి ఆహ్వానించా లనుకున్నాడు. సారథి మనసు తేలిక పడింది. సాయంకాలం కారులో ఉత్సాహవేగంతో వచ్చి యింటిముందు ఆగాడు. గేటు దగ్గర మాసిన గుడ్డలతో ఒక యువకుడు పలకరించాడు. పొడుగాటి దేహంవంచి దగ్గరకు వచ్చి నమస్కారం చేశాడు. తను ప్రైవేటు డాక్టరునుకొని కాంపౌండరుగా చేరేందుకో లేక వాళ్లవాళ్లకు ఎవరికయినా ప్రమాదంగా ఉంటేనో వచ్చి ఉంటాడు. సారథికి యిటువంటి వాళ్ళు మామూలే! లోపలకు రమ్మని చెప్పి కారు దిగి పూల మొక్కల మధ్య బెంచీ మీద కూర్చుని బూట్లు విప్పుతున్నాడు సారథి. యువకుడు దగ్గరకు వచ్చాడు. ఏదో చెప్పాలని సంకోచిస్తున్నాడు.

"ఎవరు మీరు?" సారథి అతని ముఖంలోకి చూశాడు.

"నా పేరు కరుణాకర్... మీతో మాట్లాడాలని మధ్యాహ్నం నుంచి యిక్కడ ఉన్నాను."

సారథి పథకం గట్టిగాకొట్టిన బంతి మాదిరి లేచిపోయింది ఆకాశంలోకి. అతనిని తన ముందు ఉన్న సిమెంటు అరుగు మీద కూర్చోమని చేయి చాచాడు. అతను కూర్చున్నాడు బిక్కు బిక్కుమంటూ.

"క్షమించండి...నేను చాల—"

సారథికి ఓర్పుపోయింది. విసగింపు కలిగింది.

"నాకు అన్నీ తెలుసు" అన్నాడు.

అతను బ్రతిమాలు కున్నాడు. తను చెప్పేది వివరంగా వినాలని కోరాడు.

సారథి విన్నాడు. కరుణాకర్ యింట్లోవాళ్ళ ఎదురు తిరగటంతో అనుకోకుండా అసహాయుడయిపోయాడు. కనీసం చదువుకునే స్థితి కూడపోయింది. సమతకోసం ఏమయినా చేయాలను కున్నాడు. తరువాత యింట్లోనుంచి కాలు బయట పెట్టాడు. అక్కడా ఇక్కడా తిరిగాడు. తన పరిస్థితి వివరిస్తూ సమతకు లేఖలు వ్రాశాడు. సమత నుంచి అతనికి ఏ కబురూ అందలేదు. స్నేహితుల సాయంతోయూనివర్సిటీకి వెళ్ళాడు. సమత అక్కడ లేదు. చివరికి యిల్లు చేరాడు. ఒకరోజు సమత వ్రాసిన ఉత్తరాలు తన కంట పడినాయి. అవన్నీ అతనికి ఇంతకాలం కన్పించకుండ దాచబడినాయి. తను ప్రేమ ఏ విధంగా ఫలించిందీ, సమత స్థితి తెలుసుకొని సమతకోసం బయల్దేరాడు. ఏలాగో సమత స్వస్థలం చేరాడు. కాని అక్కడ నిరాశ ఎదురైంది. ఎన్నో ప్రయత్నాలు చేసి సమత హైదరాబాదు వచ్చినట్లు తెలుసుకున్నాడు. ఇక్కడకు వచ్చి రెండు రోజులు శ్రమపడి సమత ఉనికి తెలుసుకోగలిగాడు. తనను ఎవరు సహనంతో అర్థం చేసుకోగలరు? మధ్యాహ్నం నుంచి ఎదురు చూస్తున్నాడు. ఇంతలో సారథి సాక్షాత్కరించాడు.

ఇపుడు సారథికి ఆశ్చర్యం ముంచుకొచ్చింది. కరుణాకర్ చెప్పుకు పోతున్నాడు— "ఈ రెండు రోజుల తిరుగుడులో ఒక పాత మిత్రుడు కన్పించాడు. అతని దగ్గరే వున్నాను. అతనికి ఓ పెద్ద మెడికల్ కంపెనీ వున్నది. అతనికి ఒక సైన్సుగ్రాడ్యుయేటు కావాలట. నన్ను తీసుకునేందుకు సంతోషం వెలిబుచ్చాడు. చదువు మాట ఏమయినా—నాకు యిప్పుడు నా కాళ్ల మీద నేను నిలబడగల శక్తి కలుగుతున్నది." కరుణాకర్ తన ఆశలు చెప్పుకున్నాడు. 'కావలసిన వ్యక్తి దొరికాడు. అతనిస్థితి ఇప్పుడు ఏమయితే నేం? కావలిస్తే తనే వాళ్ల జీవితానికి కొంత కాలం అండగా వుండగలననుకున్నాడు సారథి. సమత జీవితం ఒక గది చేరుతున్నందుకు ఉప్పొంగిపోయాడు. ఇంకానయం! ఎబార్షన్‌కు ఒప్పుకోలేదు కాదు. అంతా అనవ్యం అయ్యేది. ఇప్పుడు మామయ్య వుంటే ఎంత బాగుండేది?' అనుకున్నాడు సారథి. ఆయన వేదాంత ఉపన్యాసాలకు వెళ్లి ఉంటాడు. సారథికి ఊహలు పరుగులు తీస్తున్నాయి.

"—మీకు నా మీద నమ్మకం కలిగితే— దయచేసి— సమతతో నా విషయమంతా వివరించుకొనే అవకాశం కల్పించండి!" కరుణాకర్ జాలిగా ప్రాధేయపడ్డాడు. కరుణాకర్ తొందర సారథి గ్రహించాడు. తనకే యింత తొందర ఉంటే ఇక అతనికి సహజమే కదా! కరుణాకర్‌ను వెంటబెట్టుకొని సారథి మేడ ఎక్కి సమత గదివైపు నడిచాడు. సంధ్య చీకటితో నిండి ఉంది గది! పాపం! సమత తన అదృష్టం తన దగ్గరకే రావటం తెలియక దిగులుతో కూర్చుంది కాబోలు!!! సారథి ముఖం వికసించింది.


"సమతా!" సారథి గదిలో అడుగుపెట్టాడు.

కిటికీలు మూసి ఉండటం చేత గదంతా వేడిగా ఉంది.

"స...మ..తా!!" సారథి లైటు వేశాడు. కరుణాకర్ తన గొంతు తనే పట్టుకొని బాధగా అరిచాడు. "స—మ—తా."

సమత నెత్తుటి పరుపుమీద అడ్డంగా పడి ఉంది. పక్క చిందరవందరయింది. సమత కనురెప్పలు వాల్చబడినాయి. పెదాలు తడిసిపోతున్నాయి. చేతులు చల్లబడుతున్నాయి. వ్రేళ్ళు ముడుచు కొంటున్నాయి. కరుణాకర్ సమతను తన చేతుల్లోకి తీసుకొని, "సమతా" అని గట్టిగా చెవుల్లో పిలిచాడు. సారథి పిచ్చివాడి మాదిరి క్రిందకు పరుగు తీశాడు.

నల్లటి కనురెప్పలు ఎత్తబోయిందిసమత. కనురెప్పల్లోనుంచి ఎదురుగా ఉన్న క్యాలెండరులో సిపాయి నవ్వుతున్నాడు! సమత పెదాలు విడిపోయినాయి. ఏం చెప్పాలనో— లేక ఎవరిని శపించాలనో— సమత స్త్రీగా— ఏ కరుణాకర్ హస్తాల్లో పరవశం చెందిందో, ఆనంద



గోపీ మానస చోరుడు
చిత్రం—రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు
(అమ్మనబ్రోలు)

డోలికలలో ఉర్రూతలూగిందో, ఏ కరుణాకర్ కౌగిలిలో మధువు త్రాగిందో, ఏ కరుణాకర్ నీడలో యౌవనపు ఉడుకు రక్తంతో ఉప్పొంగిపోయిందో — ఆ కరుణాకర్ చేతుల్లో చల్లగా మంచు ముద్దగా చుట్టుకు పోయింది.

మిలమిల మెరిసే కన్నులు నల్లనబ్బులైనాయి.

అమృతాన్ని చిలికిన ఎర్రని పెదవులు నెదువానన నురగలు గ్రక్కినాయి.

తేజోవంతమైన ముదురు ఎడారి మాదిరి నిర్జీవమై భయం గొలుపుతున్నది.

సారథి రొప్పుతూ—సిరెంజి తీసుకు వచ్చి 'సమత' లేని శరీరంలో గ్రుచ్చి నీరైపోయాడు... సారథి వెనక్కు తిరిగి చూశాడు. కరుణాకర్ కన్పించలేదు. ★